# ఘనంగా కాంగ్రెస్ నాయకులు రామబ్రహ్మం జన్మదిన వేడుకలు

**-వేడుకలలో పాల్గొన్న పలువురు ప్రముఖులు**



మేడిపల్లి మే 30 వుదయం ప్రతినిధి మేడిపల్లి మండల పరిధి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడోజు రామబ్రహ్మం జన్మదిన వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పర్వతాపూర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు, చిన్నారులు పెద్ద సంఖ్య లో పాల్గొని,రామబ్రహ్మం కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. అనంతరం రామబ్రహ్మం మాట్లాడుతూ.... ఈయొక్క జన్మదిన వేడుక తమకు చాలా ప్రత్యేకమని తెలియజేశారు,చాలా మంది ఆత్మీయుల సమక్షంలో జన్మదిన వేడుక జరుపుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాసారం మహేష్, తవిటి. ప్రశాంత్,సోషల్ మీడియా వారియర్ దిబ్బి. శ్రీను,బద్దుల. సురేష్, సందీప్ గౌడ్, మీరాల మైసయ్య,ములుపోజు. మహేష్, స్వామి గౌడ్,ఎర్ర. వెంకటేష్ గౌడ్, నర్సింహా చారి, పర్వతాపూర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినది...

**-రైతుల బ్యాంకు ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలి..**
**-జూన్ 3వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయండి.**
**-రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు..**



పర్వతగిరి, మే 30 ( వృదయం ప్రతినిధి):రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు రైతు భరోసా సమస్యల మీద జూన్ 3వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు జరుగు ధర్నా కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా ని జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ విడుదల చేయడం జరిగిందని ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ రైతాంగం యెడల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తున్నదని అన్నారు.ఎన్నికలకు ముందు ఎకరానికి 15వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి దానిని 12 వేలకు కుదించి గత సంవత్సరము ఖరీఫ్ సీజన్ డబ్బులు జమ చేయకపోవడమే కాక రబీ సీజన్లో కూడా డబ్బులు రైతులకు పూర్తిస్థాయిలో జమ చేయలేదని విమర్శించారు. గత సంవత్సరము జిల్లాలో 277,484 ఎకరాలు సాగు చేసిన 1,63, 831 మంది రైతులు రైతు భరోసకు అర్హులుగా గుర్తించగా వారికి 166,49,04,000 జమ చేయాలి కానీ 2,02,316 ఎకరాలు సాగుచేసిన 1,41,362 మంది రైతులకు మాత్రమే 121,39,00,000 రూపాయలు మాత్రమే జమ చేసినారు.ఇంకా 75,168 ఎకరాలు సాగుచేసిన 22 వేల 469 రైతులకు ఇప్పటికీ జమ కాలేదు. ఈ సంవత్సరము నైరుతి రుతుపవనాలు ముందే రావడంతో రైతులు విత్తనాలు వేసే కార్యక్రమము ప్రారంభించారు విత్తనాలకు ఇతర పెట్టుబడులకు ఉపయోగపడే విధంగా ఇంతకుముందు రైతుబంధు రైతుల అకౌంట్లో ముందే జమ అయ్యేది. కానీ రాష్ట్ర ప్రభుత్వము నేటి కూడా రైతు భరోసా గురించి ఆలోచిస్తున్నట్టుగా కనిపించట్లేదు. కావున వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని డిమాండ్ చేశారు రైతుల ఎడల నిర్లక్ష్య ధోనితో వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తన పద్ధతి మార్చుకొని రైతాంగానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా మిగతా వారికి కూడా రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంటలకు బోనస్ ఇస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు కానీ ఒక సన్న ధాన్యానికి మాత్రమే కొంతమంది రైతులకు బోనస్ గత సంవత్సరం ఇచ్చినారు.అదే విధంగా పత్తి మొక్కజొన్న లాంటి పంటలకు బోనస్ ఇస్తానని చెప్పిన హామీని మర్చిపోయినట్లుగా కనిపిస్తుంది. ప్రభుత్వం రైతాంగం ఎడల తన విధానాన్ని సమీక్షించుకొని రైతులకు ఇచ్చిన మొత్తం హామీలను నేటికైనా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి జిల్లా కమిటీ సభ్యులు కట్కూరి శ్రీనివాసరెడ్డి కొలువుల శివ హన్మకొండ సంజీవ, పస్తం ఎల్లయ్య, గణిపాక ప్రశాంత్, గట్ల నరసింహ రాములు జగన్నాథం కార్తీక్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు...

**-అదనపు కలెక్టర్ బిఎస్ లత**






జగిత్యాల మే 30 (వుదయం ప్రతినిధి) జిల్లాలో నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాటు చేయాలని అదున కలెక్టర్ బిఎస్ లత సంబంధిత అధికారులను ఆదేశించారు శుక్రవారం అదన కలెక్టర్ బిఎస్ లతా సమీకృత జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు అనంతరం అదన కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాటు గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్ సీటింగ్ ఏర్పాట్లు పగటిబందిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు వేడుకల వద్ద ఏఎన్ఎం ఆధ్వర్యంలో వైద్య బృందం చే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అవసరమైన మేర త్రాగునీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికి అందాలన్నారు జగిత్యాల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా మే 28 సాయంత్రం నాటికి అందజేయాలన్నారు ముఖ్య అతిథి గౌరవ వందనం ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందీగా చేయాలన్నారు ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ భీమ్రావు వివిధ జిల్లా శాఖల అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సీఐగా రమణమూర్తి బాధ్యతల స్వీకరణ



లక్షెట్టిపేట, మే 30(వుదయం ప్రతినిధి): లక్షెట్టిపేట సీఐగా డి. రమణమూర్తి శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐ గా పనిచేసిన అల్లం నరేందర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో సీఐ గా పూర్తిబాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన సీఐ ని లక్షెట్టిపేట ఎస్ ఐ సురేష్, జన్నారం ఎస్ ఐ రాజవర్ధన్, దండేపల్లి ఎస్ ఐ తహసోద్దీన్ తో పాటు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ రమణమూర్తి మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని, గంజాయి, మత్తు పదార్థాలకు యువత అలవాటు పడకూడదని, ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.

# ప్రతి ఉద్యోగి ఉద్యోగ విరమణ సాధారణం!



హనుమకొండ, మే 30(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని అయితే మనం పని చేసిన రోజులలో నిర్వహించిన కార్యక్రమాలు జీవితాంతం గుర్తుంటాయని అంతేకాకుండా సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడానికి మనం పని చేసిన ఉద్యోగ విధానమే మనకు పేరు తీసుకువస్తుందని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు. శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆఫీస్ సబ్బార్డినేట్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన ఎండి సుకూర్ ను కళాశాలలో ప్రిన్సిపల్ ఉద్యోగస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ కుమార్, బోధ నేతర సిబ్బంది సంఘం అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి సుశీల్, ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ




,వెల్దండ మే 30 (వు దయం ప్రతినిధి) మండలం పరిధిలోని బండోనిపల్లి గ్రామంలో గర్భిణీ స్త్రీలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తలకొండపల్లి మాజీ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో బండోనిపల్లి గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు శుక్రవారం మెడికల్ కిట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ అంజయ్య,,జైపాలురెడ్డి, కృష్ణారెడ్డి, అశోకరెడ్డి, భూపాల్ రెడ్డి, నిరంజన్ గౌడ్ దేవయ్య, అంజయ్య, అంజయ్య గౌడ్, నర్సిరెడ్డి, కృష్ణయ్య ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# లక్షెట్టిపేట పట్టణానికి వచ్చిన కవిత



లక్షెట్టిపేట, మే 30(వుదయం ప్రతినిధి): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత శుక్రవారం లక్షెట్టిపేట పట్టణానికి వచ్చారు. మంచిర్యాల వివాహ వేడుకకు హాజరైన ఆమె మార్గమధ్యంలో పట్టణంలో తనకు పరిచయస్తులైన బాణాల నిషా లెనిన్, విజయ సారధి ఇళ్లకు వచ్చి ఆత్మీయంగా పలకరించి వెళ్లారు. ఈ సందర్భంగా చక్రవర్తుల పురుషోత్తమ చారిని తనకు పాత పరిచయస్తులైన వారి ఇళ్లకు కవిత వెళ్లడంతో పట్టణం హల్చల్ గా మారింది. ఈ సందర్భంగా విలేకరులు ప్రెస్ మీట్ కోసం ప్రయత్నించగా తర్వాత వచ్చినప్పుడు మాట్లాడతానని సున్నితంగా తిరస్కరించారు.

# అన్నారం దర్గాను దర్శించుకొని,ప్రత్యేక పూజలు చేసిన.

**-పి హెచ్ సి చైర్మన్ నవీన్ కుమార్.**



పర్వతగిరి, మే 30 ( వృదయం ప్రతినిధి) : వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని చెన్నారం గ్రామస్తులు, ( పి హెచ్ సి) ప్రాజెక్ట్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ నవీన్ కుమార్ పర్వతగిరి మండలం లోని అన్నారం షరీఫ్ యాకుబ్ షావాలి దర్గాను దర్శించుకుని చాదర్ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ సభ్యులు నవీన్ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ మొదటిసారిగా కుటుంబ సమేతంగా అన్నారం యాకూబ్ షావలి దర్గాను దర్శించుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.

# బోరేగాం ఘటనపై ప్రభుత్వం స్పందించాలి

**దళిత సంఘాల నాయకుల డిమాండ్**
**భైంసా - బాసర జాతీయ రహదారిపై రాస్తారోకో**





ముధోల్, మే 30(వుదాయం ప్రతినిధి): మండలంలోని బోరెగాం గ్రామంలో ఇటీవల బుద్ధుని విగ్రహం తొలగింపు ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలో దళిత సంఘాల నాయకులు ,అంబేద్కర్ వాదులు బోరేగాం గ్రామంలోతొలగించిన బుద్ధుని విగ్రహం పున: ప్రతిష్టించాలని కోరుతూ భైంసా- బాసర జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టారు. ఘటన జరిగిన తరువాత న్యాయాన్ని కోరుతూ చలో బోరేగాం కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగింది. ఐతే బోరేగాం గ్రామంలో నిరసన తెలిపితే అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశాలు ఉన్నందున 144 సెక్షన్ అధికార యంత్రాంగం విధించారు. దింతో ముధోల్ లో నిరసన తెలిపారు. బాసర- బైంసా జాతీయ రహదారిపై రాస్తారోకో నిరసన కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ మాల విద్యార్థి సంఘ నాయకులు, కుల నిర్మూలన సంస్థ నాయకులు మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు. రాస్తారోకోతో ఇరువైపుల సుమారు 2 కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచింది. కలెక్టర్ వచ్చి బుద్ధుని విగ్రహం పునఃప్రతిష్టిస్తామని హామీ ఇచ్చే వరకు నిరసన తెలుపుతామని రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధుని విగ్రహం ప్రభుత్వ భూమిలో శాంతియుతంగా ప్రతిష్టించిన వారిపై దాడులు చేయడమే కాకుండా ,మహిళలపై కూడా అమానుషంగా దాడులు చేసిన ఘటన తీవ్రంగా బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమాయకులైన కొందరు మాల సమాజ వ్యక్తులపై పోలీసు కేసులు పెట్టి నిర్బంధించడం తమను కలచివేస్తుందని న్యాయం చేయాల్సిన అధికారులు తమపై మొండి వైఖరి చూపడం సరికాదని వాపోయారు. ఘటన జరిగిన రోజు నుండి అధికారులను కలుస్తున్న స్పందించడం లేదని వెల్లడించారు. నిరసన ఆపి శాంతియుతంగా చర్చలు జరుపుదామని ఎస్పీ జానకి షర్మిల సూచించిన నిరసన కారులు జిల్లా కలెక్టర్ వచ్చి బుద్ధుని విగ్రహాన్ని పున ప్రతిష్టిస్తామని హామీ ఇస్తేనే నిరసన ఆపుతామని స్పష్టం చేశారు. దాదాపు 5 గంటల పాటు జాతీయ రహదారిని నిర్బంధించి రాస్తారోకో చేశారు. గత కొన్ని రోజులుగా చేస్తున్న ప్రచారంతో ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగానే కాకుండా, ముఖ్యంగా ముధోల్ మండలంలోనీ ప్రతి గ్రామంలో గట్టి పోలీసు బందోబస్తును చేపట్టారు. ముధోల్ మాజీ శాసనసభ్యులు విట్టల్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కతో మాట్లాడడంతో మంత్రి సంబంధిత అధికారులతో బుద్ధిని విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఆదేశించినట్లు విఠల్ రెడ్డి, ఆర్డీఓ కోమల్ రెడ్డి తెలిపారు. రాబోయే సోమవారం రోజు బుద్ధుని విగ్రహం తొలగించిన చోట ఆవిష్కరణ కార్యక్రమంలో బౌద్ధ పతాకాన్ని ఆవిష్కరించుకోవచ్చని హామీని ఇచ్చారు. దీంతో గ్రామస్తులు, నిరసనకారులు రాస్తారోకోను విరమించారు. తదనంతరం బుద్ధుని కాంస్య విగ్రహాన్ని ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన వ్యతిరేక పోరాట సమితి సభ్యులు, దళిత సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# 14 రకాల పంటలకు మద్దతు ధర పెంపు..

**-ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం...**
**-భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి**



కోరుట్ల మే 30 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో శుక్రవారం కథలాపూర్ మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచడానికి స్వాగతిస్తూ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అలాగే పెట్టుబడి పెట్టిన ప్రతి రైతుకు 50 శాతం లాభాలు వచ్చే విధంగా ప్రణాళికతో ఈ మద్దతు ధరలు పెంచడానికి హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడుపెల్లి గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు గాంధారి శ్రీనివాస్ పిడుగు ఆనంద రెడ్డి కంటే రాజం బండి అంజయ్య కథలాపూర్ మహేష్ నరెడ్ల రవి గడ్డం జీవన్ రెడ్డి కాసోజు ప్రతాప్ మల్యాల శ్రీకర్ నరేష్ నరేందర్ గంగ మల్లయ్య ప్రసాద్ లింగమూర్తి సాయిరెడ్డి రాజేష్ భూమయ్య మహేష్ జలంధర్ శేఖర్ భారతీయ జనతా పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల పరిశీలన...

**-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మే 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 16వ వార్డు సిఎస్ఐ చర్చిలో ఐదు లక్షలతో సిసి రోడ్డు అభివృద్ధి పనుల పరిశీలించి 25వ వార్డులో 8 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక నిధులు జగిత్యాల మున్సిపల్ కు తీసుకురావడం జరిగిందని జగిత్యాల అభివృద్ధి చేయంగా పనిచేస్తున్నానన్నారు 16వ వార్డులో దాదాపు 2.5 కోట్లతో 25వ వార్డులో రెండు కోట్ల పనులు చేయడం జరిగింది. అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శమన్నారు రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా 4520 డబ్బులు బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల సహకారం అయిందన్నారు అర్హులందరికీ ఇందిర మైండ్లో మంజూరు చేస్తామని జగిత్యాల పట్టణంలో 18 వేల ఇండ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఉచిత బస్ కళ్యాణ లక్ష్మి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు చేయూత 14 జోన్లతో 126 సర్వే నెంబర్లను మార్చడం ద్వారా చట్టబద్ధత అనుమతులు వస్తాయన్నారు బీట్ బజార్ మార్కెట్ అతి త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ఇష్టారించిన నిర్మాణాలు చేపట్టడం వల్ల రానున్న వర్షాకాలంలో కొన్ని వార్డులు జలమయం అయ్యే అవకాశం ఉందని ప్రజల సహకారంతోనే పట్టణం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం కూతురి రాజేష్ కుసరి అనిల్ నర్సమ్మ కూర గంగమలు రాజ్ కుమార్ డీఈ వరుణ్ ఏఈలు శరన్ అనిల్ గుమ్మల అంజయ్య కోటేశ్వరరావు శివ నూరి రాజేష్ కోలగాని సత్యం పెద్దింటి రాజు దుమాల రాజ్ కుమార్ గంగారం సునంద్ స్టీవెన్ పుత్రయ దయానంద్ సురేందర్ విజయరాజ్ కనకరాజ్ మోజెష్ ఆరిఫ్ రవి శంకర్ పోతునూక మహేష్ గట్టు రాజు అభి రవి క్రాంతి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# నేడు విధ్యుత్ సరఫరా లో అంతరాయం



మేడిపల్లి మే 30 (వుదయం ప్రతినిధి) సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా శనివారం విధ్యుత్ సరఫరా లో అంతరాయం ఉండే ప్రాంతాలు మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు 11కె వి కచవని సింగారం ఫీడర్ నుండి 33/11కె వి ప్రతాపసింగారం సబ్ స్టేషన్ పరిధిలోని మత్వెల్లి గూడ, హిల్స్ వ్యూ కాలనీ, డ్రీమ్ హెూమ్స్ కాలనీ,శ్రద్ధ హెూమ్స్, దేవశ్రీ హెూవ్స్, మహేశ్వరీ కాలనీ, కాచవని సింగారం,ఆర్టీసీ కాలనీ, క్రాంతి దీప కాలనీ తదితర ప్రాంతాలకు విధ్యుత్ సరఫరా లో అంతరాయం ఉండనుంది,అలాగే మధ్యాహ్నం 3 నుండి 4 గంటల సమయం లో 11కె వి చెన్నారెడ్డి తోట ఫీడర్ నుండి 33/11కె వి పీర్జాదిగూడ సబ్ స్టేషన్ పరిధిలోని చెన్నారెడ్డి తోట కాలనీ, రాంచందర్ సింగ్ కాలనీ, మానస నగర్, హరిహర సౌఖ్య, మల్లిఖార్జున నగర్ మొదలగు ప్రాంతాలకు విధ్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని ఏ ఈ సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

# జర్నలిస్టుల జాతర రజితోత్సవ

-సంబురాలు అంబరాన్ని తాకాలి...
-టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్



జగిత్యాల మే 30 (వుదయం ప్రతినిధి) జర్నలిస్టుల జాతర రజితోత్సవ సంబురాలు అంబరాన్ని తాకేలా జరుపుకుందామని టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ అన్నారు జగిత్యాల జిల్లా కొడిమ్యాల ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల జాతర పోస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31న హైదరాబాద్ లో జరుగనున్న జర్నలిస్టుల జాతర సంబురాలు విజయవంతం చేసేందుకు జర్నలిస్టు లు తరలిరావాలని పిలుపు నిచ్చారు టీయూడబ్ల్యూజె, టీజెఎఫ్ ఏర్పడి 25 ఏళ్లు పూర్తి అవుతున్నందున హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జగిత్యాల జిల్లా నుండి జర్నలిస్ట్ మిత్రులు పెద్ద ఎత్తున కదలిరావాలన్నారు 2001మే లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మన యూనియన్ ఆవిర్భవించిందన్నారు ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందుండి తెలంగాణ సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు యూనియన్ ఏర్పడి 25 ఏళ్ళు పూర్తి సందర్భంగా హైదరాబాద్ లో జర్నలిస్ట్ ల జాతర నిర్వహిస్తున్నామని ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్యులు హాజరవుతారన్నారు ఈ జాతరకు మనతో పాటు జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు ఈసమావేశంలో టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ టెంజు జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజుగౌడ్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేశ్ శేఖర్ రఫీ సతీష్ రావు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలని

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్.**
**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల మే 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండల కేంద్రంలోని చర్లపల్లి కందెనకుంట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పెండింగ్ ఉండకుండా ధాన్యం కొనుగోలను వేగవంతంగా స్పీడ్ అఫ్ చేయాలని అధికారులను ఆదేశించారు వరి ధాన్యం సెంటర్లలో ఉన్న అటువంటి ఇన్చార్జిలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని వెంట వెంటనే ధాన్యము ను రైస్ మిల్లర్లకు తరలించాలి అన్లోడ్ వెంటనే చేయించాలి వెంటనే ట్యాబ్ డాటా ఎంట్రీ చెయ్యాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలన్నారు అదే విధంగా అధికారులు అలసత్వం వహించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులతో మాట్లాడి వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే త్వరగా మిల్లర్లకు పంపిస్తామని రైతులు ఎలాంటి ఇబ్బందులు వద్దని అన్ని ఏర్పాట్లు లారీ లోడింగ్ అయిన వెంటనే పిల్లలకు పంపుతామని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధు సూదన్ బీర్పూర్ తహసిల్దార్ సుజాత సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# నీట్-పిజి 2025 పరీక్షను ఒకే షిఫ్టులో నిర్వహించాలి: సుప్రీంకోర్టు ఆదేశం



న్యూఢిల్లీ మే 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీ: దేశ వ్యాప్తంగా జూన్ 15న జరుగనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ %-% పోస్ట్ గ్రాడ్యుయేట్ (%చీజుజు-ూ+%) 2025 పరీక్షను రెండు షిఫ్టులకు బదులుగా ఒకే షిఫ్టులో నిర్వహించాలని సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. ఒకే షిఫ్టులో పరీక్షను నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని, పూర్తి పారదర్శకత ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది.కాగా, నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్టులలో నిర్వహించే నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ పలు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సంజయ్ కుమార్, ఎన్‌వీ అంజరియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్లపై శుక్రవారం విచారణ జరిపింది.మరోవైపు నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్టులలో నిర్వహించడం 'ఏకపక్షపాతాన్ని' సృష్టిస్తుందని ధర్మాసనం పేర్కొంది. 'ఏ రెండు ప్రశ్నపత్రాలు ఒకే స్థాయిలో కష్టంగా లేదా సులభంగా ఉంటాయని ఎప్పుడూ చెప్పలేం' అని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో నీట్ పీజీ 2025 పరీక్షను ఒకే షిఫ్టులో నిర్వహించాలని సుప్రీంకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది

# కోరుట్ల మండలంలో జిలుగు విత్తనాల కొరత లేదు.



కోరుట్ల మే 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలానికి తేదీ 28 5 2025న సాయంత్రం 666 బస్తాలు రాయితీ జిలుగుగా విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేసిందని వ్యవసాయ అధికారి నాగమణి తెలిపారు ఈనెల 29న ఉదయం నుండి ఆన్లైన్ పద్ధతి ద్వారా 251 బస్తాలు రైతులకు వ్యవసాయ శాఖ వారు అందించడం జరిగిందన్నారు ఇంకా 415 బస్తాలు కోరుట్ల మండల రైతులకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిని నాగమణి తెలిపారు అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని మండల వ్యవసాయ కార్యాలయం వద్ద సంప్రదించవలసిందిగా వ్యవసాయ అధికారి నాగమణి కోరారు శుక్రవారం సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ మండల వ్యవసాయ అధికారిని నాగమణి పచ్చి రొట్టి విత్తనాల సరఫరా కేంద్రాలను సందర్శించి అమ్మకాలను పరిశీలించారు

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వెండి శఠగోపురం బహుకరణ.

-భక్తురాలు సుంకరి అంకమ్మ.
-ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు.



ఖానాపురం మే 30 (వుదయం ప్రతినిధి)మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి 40వేల రూపాయల విలువ గల వెండి శఠగోపురం ఆలయ భక్తురాలు సుంకరి అంకమ్మ బహుకరించినట్లు ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు తెలిపారు. ఆలయ అర్చక స్వామి పర్వతపు శివప్రసాద్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు వేములపల్లి కళావతి, వేములపల్లి జయశ్రీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కరడుగట్టిన ఉగ్రవాదులు మసూద్ అజార్, హఫీజ్ సయీద్‌ను అప్పగించండి..

**పాక్‌కు రాజ్‌నాథ్ కీలక హెచ్చరికలు**



న్యూ డిల్లీ మే 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీఆపరేషన్ సిందూర్ అనేది కేవలం సైనిక చర్య మాత్రమే కాదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అది ఉగ్రవాదంపై మూకుమ్మడి దాడి అని పేర్కొన్నారు. పాక్ ఉగ్రవాదులను నాశనం చేసేందుకు ఏ పద్ధతినైనా అనుసరిస్తామన్నారు. పాక్ ఊహించలేని పద్ధతుల్లో ఆ చర్యలు ఉంటాయని తీవ్రంగా హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పాకిస్థాన్ ఆడుతున్న ప్రమాదకర ఉగ్రవాద ఆట ఇప్పుడు ముగిసిందని వ్యాఖ్యానించారు.యుద్ధనౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇవాళ సందర్శించారు. ఈ సందర్భంగా పాక్ కు కీలక హెచ్చరికలు జారీ చేశారు. తమ గడ్డపై ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ నిర్మూలించాలని హెచ్చరించారు. పాకిస్థాన్ చర్చలకు సిద్ధంగా ఉంటే ముందు ఉగ్రవాదులను భారత్‌కు అప్పగించాలన్నారు. కరడుగట్టిన టెర్రరిస్టులు మసూద్ అజార్ , హఫీజ్ సయీద్ ను భారత్‌కు అప్పగించాలని డిమాండ్ చేశారు. భారత నౌకాదళం పరాక్రమాన్ని పాకిస్థాన్ ఇంకా చూడలేదని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. సమగ్రమైన రీతిలో సాగిన ఆపరేషన్‌లో భారతీయ నౌకాదళ పాత్ర కూడా అద్భుతమైందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. పాకిస్థానీ నేలపై ఉన్న ఉగ్ర స్థావరాలను ఐఏఎఫ్ ధ్వంసం చేస్తే, ఆరేబియా సముద్రంలో ఉన్న భారత యుద్ధ నౌకలు.. పాకిస్థానీ నేవీని తీరానికి పరిమితం చేశాయన్నారు.

# మహిళా చట్టాలపై జిల్లా షీ టీం భరోసా టీం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు.





జగిత్యాల మే 30 (వుదయం ప్రతినిధి) మహిళల రక్షణ వారి చట్టాలపై అవగాహన లక్ష్యంగా జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మహిళలపై జరిగే నేరాలపై పోలీసులకు సంప్రదించవలసిన తీరుపై షీ టీం భరోసా సెంటర్ పనితీరు గురించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా భరోసా కేంద్రం చీటీ వారు పిల్లలు మహిళలు అనుభవించే వేధింపులు హింసకు చట్టపరంగా ఉన్న పరిష్కారాలను వివరించారు అవసరమైనప్పుడు పోలీసుల సహాయాన్ని తీసుకోవాలని సూచించారు నేరుగా సంప్రదించలేని వారు షి టీం నెంబర్ 8712670783 సంప్రదించాలన్నారు ఉపాధ్యాయులు సమాజాన్ని మోడల్ చేసే ముఖ్యమైన స్తంభాలని అభివర్ణించారు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మహిళా చట్టాలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం (పోక్స్ యాక్ట్) వండి చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు ఉపాధ్యాయులు విద్యార్థుల నైతిక అభివృద్ధికి మద్దతుగా ఉండాలని వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని చట్టబద్ధంగా పరిష్కరించే దిశగా ముందడుగు వేయాలన్నారు ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ కోఆర్డినేటర్ అనూష సపోర్టు పర్సన్స్ సుజాత సౌజన్య మహిళా కానిస్టేబుల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# స్వాధీనంలోకి నాల్గవ తరగతి సంఘ కార్యాలయం...



జగిత్యాల మే 30 (వుదయం ప్రతినిధి) తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంను కొత్తగా ఎన్నికైన నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షురాలు కె.అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం స్వాధీనంలోకి తీసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ నూతన కార్యవర్గంగా వేము ఎన్నికయ్యామని నెల రోజులు కావస్తున్నా పాత కార్యవర్గం సంఘ భవనాన్ని స్వాధీనం చేయకపోవడంతో సాధారణ సభ్యులు విలేకరుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నామన్నారు జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తామని రాష్ట్ర సంఘం ఎ పిలుపు నిచ్చినా విజయవంతం చేస్తామని పేర్కొన్నారు జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగులు ఏ సమస్యలు వచ్చినా తమకు తెలిపితే పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉమ్మడి నారాయణ అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్ రాజేందర్ ట్రెజరర్ ఎండి నసీరోద్దీన్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంతోనే ప్రతి ఒక్కరికీ న్యాయంలి

-మంత్రి కొండా సురేఖ
-వరంగల్ లో ప్రజా సమస్యలు పరిష్కరించిన మంత్రి



వరంగల్ మే 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్)కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, బడుగు, బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం ఆమె హన్మకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వివిధ వర్గాల ప్రజలు హన్మకొండలోని తమ నివాసానికి చేరుకొని సమస్యలు మంత్రి సురేఖకి విన్నవించారు. ప్రతి సమస్య వింటూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ మంత్రి సురేఖ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ..ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ..పేదల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నిరుపేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తూ పాలన సాగిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల ముందుకు సాగుతున్నాయని తెలిపారు.

# డల్లాస్ నగరంలో బి ఆర్ యు ఎస్ ఏ యువజన విభాగం పర్యవేక్షణలో సన్నాహక సమావేశంలో పాలుగోన్నా..

**ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



పర్వతగిరి, మే 30 ( వృదయం ప్రతినిధి) : బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు డల్లాస్ నగరంలో బిఆర్ఎస్ యుఎస్ఏ యువజన విభాగం పర్యవేక్షణలో సన్నాహక సమావేశం జరిగింది ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిధిగా పాలుగోన్నారు.శ్రీనివాస్ గౌడ్ మాజీ మంత్రి ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అతిథులుగా పాల్గొన్నారు.ఇతర ప్రాంతాల నుండి వందలాది మంది యువత, విద్యార్థులు, యువ నాయకులు పాల్గొన్నారు, వీరితో పాటు నార్త్ టెక్సాస్ విశ్వవిద్యాలయం, టెక్సాస్ విశ్వవిద్యాలయం డల్లాస్ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. పేదల కోసం, గ్రామాల కోసం, రైతుల కోసం విప్లవాత్మక మార్పులు మరియు అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత నందమూరి తారక రామారావు, కెసిఆర్ లు అన్నారు. తెలంగాణకు నీళ్లు తెచ్చిన దార్శనిక నాయకుడు తెలంగాణ కోసం ప్రాణం పోయిన పర్వాలేదు తెలంగాణ తెచ్చుడో కెసిఆర్ చచ్చుడో అని నిరాహార దీక్షలు చేసి మేధావులు, విద్యార్థులు, రైతులు, ఎన్ ఆర్ ఐ విద్యార్థులు, పారిశ్రామిక వేత్తల సహకారంతో దిక్ష మెదలు పెట్టి ప్రాణాలు కొస ఊపిరిలో ఉన్న సందర్భంలో కేంద్రం తల వచ్చి తెలంగాణ ప్రకటించిందనిఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ గారిదే. ఆయన నాయకత్వం తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తన గానంతో సభ్యులను మంత్రముగ్ధులను చేశారు.మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, గదరి కిషోర్, పైలట్ రోహిత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గ్యాదరి బాలమల్లు, జాన్సన్ నాయక్, ముట జయసింహ, పుట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఆశిష్ యాదవ్, అభిలాష్ రంగినేని పాల్గొన్నారు.

ముందుచూపుతో యువతతో గ్రాండ్ మీటింగ్ నిర్వహించి నందుకు బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ మహేష్ బిగాల కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.బిఆర్ఎస్ యుఎస్ఏ కోఆర్డినేటర్ తన్నీరు మహేష్ మాట్లాడుతూ.. జూన్ 1న జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్లో ప్రవాసులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ యుఎస్ఏ యువ నాయకులు ఉదయ్ యాదవ్, సామ్ పూసపల్లి, శశి దొంతినేని, అనిల్ పెండ్యాల్ తదితరులు నిర్వహించారు. విశ్వవిద్యాలయాల నుండి యువత ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన పోలీసు అధికారులు.

**నకిలీ విత్తనాలు అమ్మితే కటిన చర్యలు తప్పవు..**



పరకాల మే 29 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గ పరిధిలోని పరకాల మరియు వివిధ మండలంలోని విత్తన దుకాణాలను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశానుసారం నకిలీ విత్తనాల నిర్మూలనలో భాగంగా పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పరకాల పోలీసు మరియు వ్యవసాయశాఖ సంయుక్తంగా తనిఖీ నిర్వహించడం జరిగినది. విత్తన షాపుల తనిఖీలలో భాగంగా ఏసిపి సతీష్ బాబు ,సిఐ క్రాంతికుమార్ మరియు వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పాల్గొని తనిఖీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరకాల పట్టణ మరియు పరిసర గ్రామాల ఎరువుల దుకాణ యజమానులు విత్తన డీలర్లు ఎలాంటి నకిలీ విత్తనాలు గడువు దాటిన విత్తనాలని అమ్మినచో వారిపైన కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించడమైనది. ఎరువుల దుకాణం షాపు ఆవరణలో స్టాక్ బోర్డు ఏర్పాటుచేసి రైతులకు సమాచారం తెలిసే విధంగా విత్తనాల రేట్లు స్టాకును పొందుపరచాలని స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేసుకోవాలని రైతుకు సక్రమంగా బిల్లులు ఇవ్వవలసిందిగా డీలర్లకు తెలపడంజరిగినది. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించిన, అధిక ధరలకు విత్తనాలు అమ్మిన వారి పైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పలు పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



జన్నారం, మే 30(వుదయం విలేకరి) పలు పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను ఎంఈఓ విజయ్ కుమార్ పంపిణీ చేశారు. శుక్రవారం జన్నారంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య పుస్తకాలు,స్కూల్ యూనిఫామ్స్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైన రోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని,విద్యార్థులకు పంపిణీ చేసే యూనిఫామ్స్ లలో 50 శాతం పూర్తయ్యాయని తెలిపారు. చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారికి ప్రభుత్వం నుంచి వచ్చే ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫామ్ లు అందజేస్తామని కావున తల్లిదండ్రులు తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోల్ హనుమాన్ వద్ద హరికథ కాలక్షేపం...

**లలిత కళా సమితి ఆధ్వర్యంలో కళాజాతర...**
**అధ్యక్షులు సినీ నటులు గోధుర్ మురళీ...**






మెట్ పల్లి మే 30 (వుదయం విలేఖరి)లలిత కళా సమితి మెట్ పల్లి 50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో తేదీ 31 5 2025 శనివారం సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు లలిత కళా సమితి ఆధ్వర్యంలో గోల్ హనుమాన్ దేవాలయ కమిటి సుభాష్ యూత్ అక్కడి మిత్రబృందం కళాభిమానుల సహకారంతో శ్రీరామ్ భట్టర్ హైదరాబాద్ చే హరికథా కాలక్షేపం (అన్నమయ్య జన్మవృత్తాంతం) కార్యక్రమం నిర్వహించబడునని సంస్థ అధ్యక్షులు గోధుర్ మురళి వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్ ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య లు శనివారం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ పల్లి కళాకారుల వేదిక లలిత కళా సమితి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2025 ఉగాది నుండి 2026 ఉగాది వరకు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామన్నారు ఇందులో భాగంగానే ఈ నెల 31న గోల్ హనుమాన్ దేవాలయం వద్ద అన్నమయ్య జన్మదిన వృత్తాంతం పై హారికథ ఉంటుందన్నారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు కళాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

# కార్పోరేట్ ఉద్యోగాలకు ఎన్ యస్ వి విద్యార్థుల ఎంపిక...



కోరుట్ల మే 30 (వుదయం ప్రతినిధి) స్థానిక ఎన్ యస్ వి డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న కామర్ అండ్ మెనెజ్ మెంట్ విద్యార్థులకు బజాజ్ ఫిన్ సర్వ్ రూబికాన్ వారి ఆధ్వర్యంలో శ్రీరామ్ గ్రూప్ ఆఫ్ హెూమ్ లోన్స్ ఐటి నాన్ ఐటి విభాగంలో ఉద్యోగాల కోసం శుక్రవారం ఎన్ యస్ వి డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ డైవ్ నిర్విహించడం జరింగింది ఇట్టి ప్లేస్మెంట్ డ్రైవ్లో వివిధ విభాలలో నిర్వహించిన ఇంటర్వ్యూలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుగ్గిల్ల శివాణి బలుసు అఖిల చెన్న శ్రీజ గజ్జి ప్రవళిక గట్టు పూజిత ఎర్రోజు తేజశ్విని నీలం మానస పొన్నం హర్షిని సిరిపురం మధుమిత సుంకె వైష్ణవి పి దీక్షితలు ఉద్యోగాలకు ఎంపికయ్యారు ఉద్యోగాలు సాంధిచిన విద్యార్థులకు 4 నెలల పాటు ఇంటర్న్ షిప్ ట్రేనింగ్ అందిస్తూ 16 వేల రూపాయల జీతం కూడా ఇస్తారు ట్రేనింగ్ పూర్తి అవగానే సంవత్సరానికి 5 లక్షల రూపాయల ప్యాకేజీ తో ఉండే ఉద్యోగానికి ఎంపిక అవుతారు గ్రామీణ ప్రాంతంలో డిగ్రీ చదువుతు కార్పోరేట్ ఉద్యోగాలకు 5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం సాంధిచాడానికి ముఖ్య కారణం మేము కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం నుండే ఉద్యోగ సాధనకు కావలసిన మేళుకోలను అందిచడం ద్వారా తృతీయ సంవత్సరం చదువుతునే ఉద్యోగాలు సాధించడం సాధ్యమైనది కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ తెలిపారు ఇట్టి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ అకాడమిక్ డైరెక్టర్ ఎస్ నరేష్ ప్రిన్సిపల్ మునీంధర్ రెడ్డి అధ్యాపకులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిచారు

# వృద్ధులను వేధిస్తే చట్టపర చర్యలు...

**-కోరుట్ల తహసీల్దార్ కృష్ణ చైతన్య**



కోరుట్ల మే 30 (వుదయం ప్రతినిధి) వయోవృద్ధులను వేధిస్తే ఆర్డీవో జీవాకర్ రెడ్డి ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య అన్నారు శుక్రవారం జిల్లా సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజన్స్ కార్యవర్గ ప్రతినిధులు నూతనంగా కోరుట్ల మండల తహశీల్దార్ గా పదవీ భాధ్యతలు స్వీకరించిన కృష్ణ చైతన్య ను కలిసి సన్మానించారు అనంతరం సీనియర్ సిటీజన్స్ చట్టం పుస్తకాలను తహశీల్దార్ ఆవిష్కరించారు ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లాలో సీనియర్ సిటీజన్స్ సమస్యలను జిల్లా కలెక్టర్ ఆర్డీవో ల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షులు సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ను కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం వారి కార్యవర్గంను తహశీల్దార్ అభినందించారు ఈకార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ ఉపాధ్యక్షులు ఎండి సైఫోద్దీన్ గౌరవ సలహాదారు వెంకటేశ్వరరావు డివిజన్ కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు

# ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు...



మెట్ పల్లి మే 30 (వుదయం విలేఖరి) టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి అందరి ప్రియతమ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అనంతరం కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తెలంగాణ కాంగ్రెస్ కిసాన్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ నియోజవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్ మొగిలిపేట విడిసి మాజీ చైర్మన్ మహబూబ్ ఖాన్ ఎండి జాఫర్ మామిడి రాజశేఖర్ రెడ్డి ఇప్పపెల్లి గణేష్ గోపిడి నరేశ్ బైండ్ల శ్రీకాంత్ సల్ల సునీల్ దామ రాజేశ్ మొగిలి రాజేందర్ పిట్టల వెంకటేష్ కుందేల హరీష్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మెగా వైద్య శిబిరానికి అనుహ్యా స్పందన



మెట్ పల్లి మే 30 (వుదయం విలేఖరి) తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా మెట్పల్లి పట్టణంలోని సాయి శ్రీనివాస హాస్పిటల్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు సుమారు 200 మందికి ఉచితంగా వైద్యులు డాక్టర్ వెంకట సాయి డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ జనరల్ కంటి వైద్య సేవలు అందించారు వారికి షుగర్ టెస్ట్ లు నిర్వహించి కంటి అద్దాలు మందులు చుక్కల మందులు టాబ్లెట్లు ఉచితంగా అందజేశారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ హాఫీజ్ ఇల్లందుల రాజు కంబ సురేష్ పొట్ట ప్రేమ్ హాస్పిటల్ డైరెక్టర్ ఆవుట్ల లక్ష్మణ్ సిబ్బంది ప్రశాంత్త వంశీ సుద్దాల సుజాత సాగర్ సుమంత్ సోనీ సింధు దీపిక తదితరులు పాల్గొన్నారు

# స్వాధీనంలోకి నాల్గవ తరగతి సంఘ కార్యాలయం...

జగిత్యాల మే 30 (వుదయం ప్రతినిధి) తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంను కొత్తగా ఎన్నికైన నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షురాలు కె.అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం స్వాధీనంలోకి తీసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ నూతన కార్యవర్గంగా మేము ఎన్నికయ్యామని నెల రోజులు కావస్తున్నా పాత కార్యవర్గం సంఘ భవనాన్ని స్వాధీనం చేయకపోవడంతో సాధారణ సభ్యులు విలేకరుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నామన్నారు జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తామని రాష్ట్ర సంఘం ఎ పిలుపు నిచ్చినా విజయవంతం చేస్తామని పేర్కొన్నారు జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగులు ఏ సమస్యలు వచ్చినా తమకు తెలిపితే పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉమ్మడి నారాయణ అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్ రాజేందర్ ట్రెజరర్ ఎండి నసీరోద్దీన్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు...

**నూతన మహిళ సమాఖ్య ఏర్పాటు...**
**కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన షాకీర్ సిద్ధికి.**



మెట్ పల్లి మే 30 (వుదయం విలేఖరి) ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి ఆధ్వర్యంలో శుక్రవారం మెట్ పల్లి పట్టణంలో నిర్వహించారు శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా 25 మహిళా సంఘాలతో కలిపి శ్రీధర్ బాబు మహిళా సమాఖ్య సంఘాన్ని ఏర్పాటు చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను షాకీర్ సిద్ధికి కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా షాకీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పట్టణంలో అభివృద్ధి జరుగుతుందని పట్టణంలోని 12 వ వార్డులో కోటి 50 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం కోటి యాభై లక్షలతో మురుగు కాలువల నిర్మాణం మరో కోటి 50 లక్షలతో అర్బన్ కాలనీలో అమృత్ టు స్కీం ద్వారా ఇంటింటికి తాగునీటి పైపులైను ఏర్పాటు చేసినట్లు తెలిపారు అంతేకాకుండా గతంలో సోనియా గాంధీ ఇందిరాగాంధీ పేరుతో సమైక్య సంఘాలను ఏర్పాటు చేశామని ఆ సంఘాలు ఇప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని శ్రీధర్ బాబు పేరు పై ఏర్పడిన సంఘం కూడా అభివృద్ధిలో దూసుకు వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని శ్రీధర్ బాబుకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు ఈకార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు కవిత ఆర్పీ రమ్య సోనియా గాంధీ సమాఖ్య అధ్యక్షురాలు పిట్ల లావణ్య ఉపాధ్యక్షురాలు దారంగుల లక్ష్మి కార్యదర్శి మాగిని స్వప్న జ్యోతి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అరిసెల మాధవి హసీనా నాగమ్మ ధరంగుల పోసాని ఎండి జాకీర్ సాహెూ శ్రీను సోహెల్ అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# త్వరలో 3 సబ్ స్టేషన్ల ప్రారంభం..పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**వేసవిలో ప్రజలకు కోతల్లేని నాణ్యమైన విద్యుత్తు అందించాం..**
**వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ పంపిణీ..**
**టెండర్ దశలో మరో నాలుగు సబ్ స్టేషన్లు..**
**ఐలాపూర్ లో 100 కోట్లతో 220/33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి కసరత్తు..**

సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్ల నిర్మాణాలు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని డిఈలు, ఏడిఈలతో విద్యుత్ సరఫరా, పంపిణీ అంశాల పైన ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించామని తెలిపారు. ఇందుకు సహకరించిన అధికారులను ఆయన అభినందించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇనుప స్తంభాలు వెంటనే తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ తీగలు వేలాడే పరిస్థితిలో ఉంటే నూతన తీగలు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతనంగా రామచంద్రాపురం, అమీన్పూర్ గోశాల, చక్రపురి కాలనీల పరిధిలో 15 కోట్ల రూపాయలతో 33/11 కెవి సామర్థ్యంతో సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, అతి త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు పటాన్చెరు మండలం పోచారం, సింఫనీ కాలనీ, రామేశ్వరం బండ, గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం పరిధిలో 33/11 కెవి సబ్ స్టేషన్ల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించడం జరిగిందని.. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. తెల్లాపూర్ పరిధిలో 33/11 కెవి సబ్స్టేషన్ నిర్మాణ దశలో ఉందని తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో భవిష్యత్తు అవసరాల కోసం. ఐలాపూర్ పరిధిలో 100 కోట్ల రూపాయలతో 220/33 కెవి సబ్ స్టేషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టులో భాగంగా రామచంద్రపురం, భారతీ నగర్, పటాన్చెరు డివిజన్లో పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు కోసం సర్వే నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ సమావేశంలో డి ఈ భాస్కరరావు, ఏ డి ఈ లు సంజీవ్, దుర్గా ప్రసాద్, తులసి రామ్, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు

**నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ల మంజూరు..**
**లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి..**
**సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు**



రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

పటాన్చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుడి గృహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు.

ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. చిన్న కంజర్ల గ్రామంలో 65 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, గృహ నిర్మాణ శాఖ డిఈ రవీందర్, గ్రామీణ నీటిపారుల శాఖ డిఈ శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.